AUM SRI SAI RAM
Sri Sathya Sai Seva Organisations
Andhra Pradesh

**సర్క్యులర్ సంఖ్య 20/SP/AP** **తే26.07.2022ది**

# సమితి స్థాయి సాధనాశిబిరం– "కుటుంబ సంగమం"– ఆగస్టు 7, 2022

శ్రీ సత్యసాయి సేవా సంస్థల దక్షిణ జోన్ అధ్యక్షులు ప్రొ. ముకుందన్ గారి ఆదేశానుసారం ఆగస్టు నెలలో 7వ తేదీన సమితి స్థాయిలో (సమితిలో) "కుటుంబ సంగమం" పేరుతో సాధనాశిబిరం నిర్వహించుకొనవలసి ఉన్నది. ఈ సాధనాశిబిరంలో సమితికి చెందిన పదాధికారులు, భక్తులు అందరూ కుటుంబసభ్యులతో పాల్గొనే విధంగా కన్వీనర్లు కృషి చేయవలయును. సమితికి అంతకు ముందు వచ్చి, వయసు రీత్యా లేక అనారోగ్య రీత్యా ప్రస్తుతం రాలేకపోతున్న భక్తులను ఇంటివద్ద పలకరించి వారుకూడా ఈ సాధనా క్యాంపులో పాల్గొనేవిధంగా చూడవలెను. సభ్యులు ప్రతి ఒక్కరు ఇతరులు కొంతమందికి కూడా సరిపోయేవిధంగా ఇంటి వద్ద ఆహారం తయారుచేసి అందరూ కలిసి సాధనా క్యాంపులో భోజనం చేసే విధంగా ప్రయత్నం వలెను.

**ఈ క్రింద తెలియజేసిన విధంగా సాధనా క్యాంపు జరుపుకొనవలయును**

ఉదయంఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తనతో మొదలుపెట్టుకోవాలి.

| | | | |
|---|---|---|---|
| 1 | ఉదయం 9.30 గం.లకు : ఓంకారం, గణపతి ప్రార్థన | 6 | బాలవికాస్ విద్యార్థులచే ఒక యాక్టివిటి |
| 2 | శ్రీ సత్యసాయి అష్టోత్తర పూజ | 7 | యువతచే కార్యక్రమము ( పురుషులు, స్త్రీలచే విడివిడిగా) |
| 3 | జ్యోతి ధ్యానం వివరణ, తర్వాత జ్యోతిధ్యానం చేయుట | 8 | స్వామి సందేశం |
| 4 | నవవిధప్రవర్తనానియమావళి గురించి క్లుప్తంగా వివరణ | 9 | శ్రీ సత్యసాయి సేవాసంస్థలలో చేరి సేవ చేయుటవలన పొందే ఆధ్యాత్మిక ప్రయోజనం గురించి వివరణ |
| 5 | ఆధ్యాత్మిక క్విజ్ | 10 | సంస్థాగత సమాచారం అందరికీ తెలియచేయుట |

**విసర్జన- సముపార్జన** కార్యక్రమంలో భాగంగా ఆ రోజు నుండి తాము వదలదలచిన ఒక చెడు అలవాటును ఎవరికీ చూపకుండా, చెప్పకుండా కాగితంపై వ్రాసి స్వామి సమక్షంలో అగ్నికి ఆహుతి చేయుట ద్వారా వదిలిపెట్టుట మరియు స్వామికి నమస్కరించుకొని, అక్కడ ఉంచిన మంచి గుణములు వ్రాయబడిన కాగితము ఒకటి తీసుకొని ఆరోజు నుండి ఆచరణలో పెట్టుట, తదుపరిమంగళహారతి

**సాధనాశిబిరముల ముఖ్య ఉద్దేశ్యము** వ్యక్తిగత సాధన పెంపొందించుకొనుట మరియు స్వామికి మరింత నచ్చినట్లుగా తయారగుట. కనుక ఈ విషయములను దృష్టిలో ఉంచుకొని సాధనాశిబిరము నిర్వహించుకోవలసియున్నది.

సదా శ్రీసత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్రాధ్యక్షులు
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్రప్రదేశ్.

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com